క్లుప్తంగా

నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు

భద్రాచలంఅర్బన్: నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు విధించినట్లు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే వేడుకలు జరుపుకోవాలని, ఏదైనా కార్యక్రమం జరుపుకునేవారు ముందు పోలీసుల వద్ద అనుమతి తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతీ కార్యక్రమం కూడా సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే తప్పనిసరిగా జరగాలని తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించొద్దని, ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటారని తెలిపారు. వైన్సులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీయర్ మఠంలో ప్రవచనాలు


లక్ష్మిని సత్కరిస్తున్న ఈఓ రమాదేవి

భద్రాచలం: ధనుర్మాసాలను పురస్కరించుకొని భద్రాచలంలో ఉన్న జీయర్ మఠంలో తిరుప్పావై ప్రవచనాలను జరుగుతున్నాయి. సూర్యాపేటకు చెందిన దరూరి గోదా లక్ష్మీ ప్రతి రోజు సాయంత్రం ఈ ప్రవచనాలను భక్తులకు అందజేస్తున్నారు. శుక్రవారం ఆమెను రామాలయ ఈవో ఎల్ రమాదేవి సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. ప్రధానార్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, స్థానాచార్యులు కేశఠ స్థలశాయి, మఠం నిర్వాహకులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మణుగూరు రూరల్: పట్టణంలోని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్‌లో 55శాతం మార్కులు, సెట్, నెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 2 సాయంత్రం 5లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నాయీబ్రాహ్మణ సొసైటీ అధ్యక్షుడిగా కన్నయ్య

దుమ్ముగూడెం: మండల నాయిబ్రహ్మణ సొసైటీ అధ్యక్షుడిగా సుంకరి కన్నయ్య ఎన్నికయ్యారు. శుక్రవారం లక్ష్మీనగరంలో నాయిబ్రాహ్మణ సొసైటీ ఎన్నికలు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా సుంకరి కన్నయ్య, కార్యదర్శిగా సుంకరి సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కరుణాకర్, ఉపాధ్యక్షులు రామవరపు మధు, కమిటీ సభ్యులు పోడకలపల్లి శ్రీను, రమేష్, వీరయ్య, రాము, శంకర్, దుర్గ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యపై వినతి

అశ్వాపురం: మండల పరిధిలోని సంద్రలబోడు గ్రామంలో పర్యటించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు చింతిర్యాల రహదారి సమస్యపై ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. చింతిర్యాల క్రాస్ రోడ్డు నుంచి చింతిర్యాల వరకు రహదారి దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతులకు, రోడ్డు నిర్మాణం చేపట్టేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దీన్, యక్కటి సత్యనారాయణరెడ్డి, పుల్లారెడ్డి, తెల్లం వీరభద్రం, వలబోజు మురళికృష్ణ, సంతపురి సతీష్, సవలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కరకగూడెం: మండలంలోని అనంతారం ఎస్సీ కాలనీకి చెందిన పెద్ది సమ్మక్క ఇటీవల మృతిచెందగా శుక్రవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, సరుకులు రూ. 2 వేల ఆర్థికసాయం అందజేశారు. పాపారావు, రాజేంద్రప్రసాద్, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మాలధారుల ఇరుముడి

గుండాల: మండలంలోని రామాలయంలో మణికంఠ సేవా సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నటరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకుని నగర సంకీర్తన చేసి శబరిమలై పయనమయ్యారు. రవి, నాగరాజు, సురేష్, శ్రీను, ఉపేందర్, యాకయ్య, యాకరాజు, శ్యామ్, నరేష్, నవీన్ ఉన్నారు.

గుంతలమయంగా వారధి..

తాలిపేరు వంతెనపై గోతులు
- ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి
- తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపులేని అధికారులు


వంతెనపై ప్రమాదకరంగా ఉన్న గుంత


తాలిపేరు నదిపై వంతెన

చర్ల రూరల్: చర్ల మండలం తేగడ గ్రామం వద్ద తాలిపేరు నదిపై సుమారు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన రహదారి గుంతలమయంగా మారింది. గుంతలమయంగా మారిన కారణంగా ప్రధాన రహదారి ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది.

రద్దీతో గోతులు..

చర్ల నుండి వాహనాల రద్దీ పెరగడంతో బ్రిడ్జిపై పిల్లర్ - పిల్లర్ మధ్య గోతులు ఏర్పడ్డాయి. సుమారు 22 సంవత్సరాల క్రితం తాలిపేరు నదిపై ఉన్న లోలెవల్ వంతెన వద్ద పడవ ప్రమాదం జరిగింది. దీంతో అదే ఏడాది కొత్త వంతెన నిర్మాణం చేపట్టగా పదిహేనేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చింది. అయితే, రద్దీ పెరగడంతో, నిర్వహణ లోపంతో ఈ వంతెన ప్రస్తుతం ప్రమాదాలకు నెలవుగా మారింది. పిల్లర్, పిల్లర్‌కు మధ్య ఉన్న గ్యాపుల్లో రబ్బర్లు ఏర్పాటు చేసినప్పటికీ నిత్యం తిరిగే వాహనాలతో పాటు ఇటీవల ఇసుక లారీలు పెరగడంతో రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రదేశంలో తారు పోశారు. కానీ ఇటీవల కురిసిన వర్షాలకు తారు పూర్తిగా కొట్టుకుపోయి గుంతలమయంగా మారింది.

నిత్యకృత్యంగా ప్రమాదాలు

పిల్లర్ల మధ్య గ్యాప్ రావడంతో తరచుగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ద్విచక్ర వాహన దారులు తాలిపేరు వంతెనపై ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించి వంతెనపై ఉన్న పిల్లర్, పిల్లర్‌కు మధ్య గ్యాపుల్లో రబ్బర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. అలాగే, గుంపెనగూడెం ప్రధాన రహదారిపై ఏర్పడ్డ భారీ గుంతల వద్ద మరమ్మతులు చేయాలని విన్నవిస్తున్నారు.

> **త్వరలోనే మరమ్మతులు...**
>
> తాలిపేరు నది వంతెనపై గోతులను త్వరలోనే పరిశీలిస్తాం. పిల్లర్, పిల్లర్ మధ్య ఉన్న గ్యాపులను పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. అలాగే గుంపెనగూడెం ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చేస్తాం.
>
> – బి.హరిలాల్, ఆర్అండ్‌బీ, డీఈ, భద్రాచలం

పాలకుడిని కాదు సేవకుడినే..

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

అశ్వారావుపేట: నేను పాలకుడిని కాదు ప్రజా సేవకుడినేనని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులు, విలేకరులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మండలానికి ఒక కార్యాలయం ప్రారంభించి అక్కడి నుంచే నేరుగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్రానికి బస్ సౌకర్యం, అశ్వారావుపేటలో డ్రెయినేజీ, టర్ లైటింగ్ ఏర్పాటుకు ఇప్పటికే శ్రీకారం జరిగిందని, వేగవంతం చేయాలని అధికారులకు సూచించామన్నారు.

పరామర్శలు.. పలకరింపులు..

అశ్వారావుపేట బీసీ కాలనీకి చెందిన షేక్ లాల సాబ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం తన తోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న షేక్ ముబారక్ బాబా నివాసానికి వెళ్లగా ముబారక్ బాబా తల్లి షేక్ ఫాతిమా బేగంతో ముచ్చటించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు జూపల్లి రమేష్‌బాబు బత్తుల అంజి, చిన్నశెట్టి యుగంధర్, జూపల్లి ఉపేంద్రబాబు, నండ్రు రమేష్‌బాబు, మొగళ్లపు చెన్నకేశవరావు, కానూరి మోహన్‌రావు తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

ములకలపల్లి : ఆరోగ్యశ్రీ జిల్లా ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు మడకం చిరుమప్ప ఆధ్వర్యంలో గండుగులపల్లిలోని స్వగృహంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ జిల్లా సభ్యులు హరిప్రసాద్, జగదీష్, నాగేశ్వరి, సుజాత, కృష్ణ, రాము, కృష్ణమోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'తొలిమెట్టు'ను సక్రమంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న ప్రసాద్‌రావు

అశ్వారావుపేటరూరల్: తొలిమెట్టు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని అశ్వారావుపేట తొలిమెట్టు మండల నోడల్ అధికారి ప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో తొలిమెట్టుపై మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.అభ్యసన సామగ్రితో బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం తొలిమెట్టుపై హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. హెచ్‌ఎంలు, సీఆర్పీ భూక్యా మల్లేష్ నాయక్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడాలి

మణుగూరు రూరల్: హక్కుల సాధనకు మహిళలు ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి లక్ష్మీకుమారి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యలు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సమైక్య మండల మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోజు రోజుకు మహిళలపై అగయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వం మహిళలతో జరుగుతున్న ఆరాచకాలను అరికట్టాల్సింది పోయి నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ప్రకటించినా అమలుకు మాత్రం నోచుకోలేదన్నారు. సుజాత, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, సుధాకర్, మునావత్ మంగమ్మ, కావ్య రెడ్డి, విజయలక్ష్మీ, పద్మ, సమ్మక్క, నిర్మల పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

గుండాల: మూడు విప్లవ పార్టీలో ఐక్యత సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజాపంథా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఈ దేశంలో సమసమాజం, నూతన ప్రజాస్వామిక సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తోందన్నారు. దేశంలో ఒకే బలమైన కమ్యూనిస్టు పార్టీ ఏర్పడాలనే లక్ష్యంతో పీసీసీ సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీలు ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. నాయకులు ఆర్‌ఎస్సీ బోస్, వెంకన్న, వాంకుడోత్ అజయ్, సింగన్న, తెల్లం రాజు, పూనెం మంగయ్య, కృష్ణ, కోడూరు జగన్ పాల్గొన్నారు.

ఉచితంగా కాన్పు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని బ్యాక్‌రోడ్డులో గల జీవన్ ఆస్పత్రిలో పేద మహిళకు గురువారం ఉచితంగా కాన్పు చేశారు. పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ ఇటీవల మరణించగా అతని భార్య నిండు గర్భిణి కావడంతో భద్రాచలం ఆటో జేఏసీ యూనియన్ నాయకులు గర్భిణి పరిస్థితిని జీవన్ ఆస్పత్రి వైద్యురాలు స్పందన, వైద్యులు కృష్ణప్రసాద్ల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వైద్యులు సదరు మహిళకు ఉచితంగా కాన్పు చేస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. ఈ మేరకు కాన్పుతో పాటు వైద్యం అందించిన ఆస్పత్రి యాజమాన్యానికి యూనియన్ అధ్యక్షుడు శంకర్, సెక్రెటరీ రాయల శ్రీను, కొత్త మార్కెట్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

అండర్-17 క్రికెట్ జట్టుకు విద్యార్థిని ఎంపిక


భాగ్యశ్రీని అభినందిస్తున్న డైరెక్టర్ రమేష్‌బాబు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ఇంటర్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న భాగ్యశ్రీ అండర్-17 జట్టుకు ఎంపిక కాగా డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తే అన్ని విజయాల్లో విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యశ్రీ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయోత్సవ సంబురాలు

మణుగూరు రూరల్ : సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా గెలుపొందడంపై ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. మణుగూరు ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లు వద్ద నాయకులు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, నాయకులు రామనర్సయ్య, ఈశ్వరరావు, పుల్లారావు, నాగరాజు, శ్రీనివాసరావు, సురేందర్, యోహాన్, పాపారావు, గణపతి, శరత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

మణుగూరు రూరల్: ప్రజాపాలన దరఖాస్తు పూర్తి విధి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నల్లగట్ల రఘు, నాయకులు పాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ధ్రువీకరణ పత్రాల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, కుమార్, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీగా పథకాలు అందజేస్తాం..

- ఎమ్మెల్యేలు పాయం, జారె
- కొనసాగుతున్న ప్రజాపాలన సభలు..

కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్రజాపాలనతో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపరిపాలన సభలు శుక్రవారం భద్రాచలం, అశ్వారావుపేట, మణుగూరు నియోజకవర్గాల్లో కొనసాగాయి.


మణుగూరు రూరల్/ అశ్వాపురం: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాయం, అధికారులు


ములకలపల్లి : మాధారంలో ఎమ్మెల్యే జారె


దమ్మపేట : ప్రజలతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధవి


భద్రాచలంఅర్బన్: పరిశీలిస్తున్న ఆర్డీఓ మంగీలాల్


బూర్గంపాడు: నాగినేనిప్రోలులో మాట్లాడుతున్న అధికారులు

మణుగూరు రూరల్: మండల పరిధిలోని తోగ్గూడెం, లంకమల్లారం గ్రామపంచాయితీలో, మున్సిపాలిటీ లోని విఠల్‌రావునగర్,రామాలయం టెంపుల్, శేషగిరినగర్ హనుమాన్ టెంపుల్ ప్రాంతాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తోగ్గూడెం గ్రామంలో ఎమ్మెల్యే పాయం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, సర్పంచ్ బొగ్గం రజిత, ఎంపీటీసీ జి.కోటేశ్వరరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ వెంకటేశ్వరరావు, నాయకులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, సామా శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: ఐదు పథకాలకు ఒక్కటే దరఖాస్తు అని ఎవరికి ఏ పథకం కావాలో టిక్ చేస్తే సరిపోతుందని ఆ దరఖాస్తును కూడా ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సంద్రలబోడు గ్రామ సభకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ ముత్తినేని సుజాత, ఏడీఏ తాతారావు, మండల ప్రత్యేక అధికారి వీరన్న, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నరేష్, ఆర్‌లు రాజేశ్వరరావు, నాగమణి, పీఆర్ ఏఈ చారి, జిల్లా, మండల కో ఆప్షన్ సభ్యులు షర్ఫియుద్దిన్, ఖదీర్, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు కమటం నరేష్, ఏనిక రవి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దమ్మపేట: ప్రజా క్షేత్రంలోనే ఉండి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని లింగాలపల్లి, జగ్గారం, మారప్పగూడెం, నాచారం, మొద్దులగూడెం గ్రామాల్లో గ్రామ సభల ద్వారా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. లింగాలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జారే మాట్లాడారు. ఎంపీపీ సోయం ప్రసాద్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, సర్పంచ్ వాడే జయ, రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, చామర్తి గోపిశాస్త్రి, ఎర్రా వసంత రావు, పర్వతనేని ప్రసాద్, రావు రవిశంకర్, సోయం నాగబాబు, బాలరాణి పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలన.

అశ్వారావుపేట నియోజకవర్గ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ మాధవి మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలోని ప్రజా పాలనలో ప్రజలు దరఖాస్తు చేస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తు ఫారంను పూర్తి చేయడం రానివారికి, కౌంటర్లలో సహాయం అందించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ ముజాహిద్, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి : మండలంలోని కొత్తగంగారం, తాళ్ళపాయ, మాధారం, కమలాపురం జీపీ కేంద్రాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీడీఓ శ్రీను, ఎంపీఓ లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బత్తుల అంజి, సర్పంచ్‌లు కారం సుధీర్, నాగమణి, బైటి రాజేశ్, వాడె నాగరాజు. గొల్ల పెంటయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, నాయకులు గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, ఎంపీటీసీలు. పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధికారులు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ శుక్రవారం సందర్శించారు. అనంతరం ప్రజలకు దరఖాస్తులు అమలు చేసే విధానాన్ని ఆయన వివరించారు.

బూర్గంపాడు: మండలంలోని నాగినేనిప్రోలు, రెడ్డిపాలెంలో దరఖాస్తులు తీసుకున్నట్లు తహసీల్దార్ తిరుమలచారి అన్నారు. జిరాక్స్ షాప్‌ల నిర్వాహకులు దరఖాస్తు ఫారాలను రూ. 20లకు చొప్పున అమ్ముతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఎవరు కూడా దరఖాస్తులు కొనవద్దని, దరఖాస్తులను ఇళ్ల వద్దనే ఉచితంగా అందిస్తామన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పెంట్లంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఊటుపల్లిలో ఎంపీడీఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో దరఖాస్తులు తీసుకున్నారు.

చర్ల రూరల్: మండలంలోని కుదునూరు గ్రామంలో ప్రజాపాలనలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. కుదునూరు ప్రజాపాలన సదస్సుకు ఎంపీడీఓ జి.రవీంద్రప్రసాద్ టీమ్ లీడరుగా వ్యవహరించారు. సర్పంచ్ కుంజా కమల, గ్రామ కార్యదర్శి కె.దివ్య, అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఐ బి.రాజగోపాల్ నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

దుమ్ముగూడెం: మండలంలోని రామారావుపేట, చింతగుప్ప, రామచంద్రునిపేట, కొత్తూరు, లచ్చిగూడెం, బండారుగూడెం పంచాయతీల్లో దరఖాస్తులు అందజేశారు. సీఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎంపీపీ రేసు లక్ష్మి, టీం లీడర్లు తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ ముత్యాలరావు, ఏఓ నవీన్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాము, ఎంఈఓ సున్నం సమ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పాత అల్లిగూడెం, మద్దికొండ, జమ్మిగూడెం, అనంతారం, నందిపాడు గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్‌లు మొడియం కృష్ణవేణి, తాటి భవాని, పెన్నడ సత్యవతి, దాసరి నాగేంద్ర రావు, వూకే వీరస్వామి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సీతారామరాజు, ఏఓ నవీన్, ఏపీఎం వెంకటేశ్వరరెడ్డి, సీడీపీఓ రోజారాణి, ఏఈలు కేఎస్‌బీ కృష్ణ, ప్రసాద్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలోని కన్నాయిగూడెం, సమత్ మోతే పంచాయతీల్లో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఎంపీడీఓ శంకర్, తహసీల్దార్ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి ఎంపీఓ కుమార్, సర్పంచ్‌లు విజయ్ కుమార్, భాగ్యలక్ష్మీ, కార్యదర్శులు శ్రీనాథ్, తరుణ్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎక్కడెక్కడ అంటే..

చర్ల రూరల్: ప్రజాపాలన గ్రామసభ మూడో రోజు శనివారం మండలంలోని పులిగుండాల, పెద్దిపల్లి గ్రామాలలో జరగనుందని అధికారులు శుక్రవారం తెలిపారు. పులిగుండాలకు అగ్రికల్చర్ ఆఫీసర్ పి.శివరాంప్రసాద్, పెద్దిపల్లికి ఎంపీడీఓ జి.రవీంద్ర ప్రసాద్ టీమ్ లీడర్లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

భద్రాచలంఅర్బన్: పట్టణంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాలలో ప్రజలు తమ దరఖాస్తులను అందిస్తున్నారు. ఇదే క్రమంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (మెడికల్ కాలనీ, శాంతినగర్, కొత్తపేట కాలనీ, శుభాష్‌నగర్ కాలనీ), ముత్యాలమ్మ గుడి సుందరయ్య నగర్ (రాజీవ్‌నగర్ కాలనీ, మనుబోతుల చెరువు కాలనీ, సుందరయ్య నగర్) కాలనీలకు చెందిన ప్రజలు తమ దరఖాస్తులను అందించాల్సిందిగా అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలకు అందించినట్లు అధికారులు తెలిపారు.

అశ్వాపురం: నేడు మండల పరిధిలోని మల్లెలమడుగు పంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరవుతారని పేర్కొన్నారు.

దమ్మపేట: మండలంలోని అల్లిపల్లి, గణేష్‌పాడు, జమేదారుబంజర, పార్కలగండి, శ్రీరాంపురం గ్రామల్లో నేడు గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు, ప్రజా పాలన దరఖాస్తులను నింపి, గ్రామ సభలోని కౌంటర్లలో అందజేసి, రశీదులను పొందాలని తెలిపారు.

అన్నపురెడ్డిపల్లి: నేడు (శనివారం) పెంట్లం, గుంపెన పంచాయతీలలో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అధికారులు తెలిపారు.

దుమ్ముగూడెం: ములకపాడు, పైడిగూడెం, కొత్తదంతెనం, అంజుబాక, చిన్నబండిరేవు, తూరుబాక పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అధికారులు తెలిపారు.


అన్నపురెడ్డిపల్లిలో..


దుమ్ముగూడెం: రామారావుపేటలో..


చర్ల రూరల్: కుదునూరులో..


అశ్వారావుపేటరూరల్: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, అధికారులు


కరకగూడెం: సమత్ మోతెలో..